# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

తిరుపతి నెల్లూరు

సోమవారం 16 అక్టోబర్ 2023 పేజీలు : 6






## 2024లో వైసీపీకి .. సంకెళ్లు తప్పవు

- నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి
- వేలాదిమందితో కిక్కిరిసిన సభ
- రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో జనసంద్రంగా పోటెత్తిన జనం



6



# ప్రతి ఇంట్లోనూ... మంచే కనిపిస్తోంది

## వైనాట్ 175 సాధ్యమే అనిపిస్తుంది

ప్రజలకు సమస్యలు తెలుసుకోవడానికి 26 న ప్రజాక్షేత్రంలోకి



- జగనన్న ఆరోగ్య సురక్ష ఓ అద్భుతం
- తిరుపతి జిల్లాలోని 7 నియోజకవర్గంలో వైసీపీ ఘన విజయం సాధిస్తాం
- 2019 ఎన్నికల్లో లో 151 సీట్లు గెలిచి మేనిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చిన సిఎం జగన్
- గడప గడప మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజలతో మమేకం అయ్యాం
- వేంకటగిరి జాతరలో ఆర్డివో కిరణ్ కుమార్ సేవలు అభినందనీయం
- ఆరు నెలల్లో ఎన్నికలు వస్తున్న నేపథ్యంలో సియం జగన్ అందరికి దిశ నిర్దేశం చేశారు.
- ప్రజలకు దగ్గర అయ్యేందుకు ప్రతి సచివాలయంలో ఒక రాత్రి గడుపుతాం
- వెంకటగిరిలో శ్రీ పోలేరమ్మ అమ్మవారి జాతర దిగ్విజయంగా విజయవంతం చేసిన గూడూరు ఆర్డివో కిరణ్ కుమ ర్, గూడూరు డీ ఎస్పీ సూర్యనారాయణ రెడ్డి లకు ధన్యవాదములు
- పనిచేసే అధికారులు చేత ప్రజలకు పని చేయించాలి
- పనిచేసే అధికారులు గూడూరు ఆర్డివో కిరణ్ కుమ ర్, -గూడూరు డీ ఎస్పీ సూర్య నారాయణ రెడ్డి లు ఉండటం ప్రజల అదృష్టం
- 175 స్థానాల్లో గెలుపు ఎందుకు సాధ్యం కాదు? గేర్ మార్చాల్సిందేనన్న సీఎం జగన్ పిలుపు ప్రజల్లోకి తీసుకెళ్లుదాం
- వచ్చే ఆరు నెలలు కీలకం .. జగనన్న మళ్లీ గెలిపించుకుందాం
- గడపగడపకూ కార్యక్రమంలో మన పార్టీపట్ల సానుకూల స్పందన ఉంది
- నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి వెల్లడి

వివరాలు 2 లో

గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్)

## నెల్లూరు రూరల్ వైసీపీలో...

# ఫుల్ జోష్ !

- తగ్గేదేలే... అంటున్న రూరల్ ప్రజలు
- జగనన్న, ఆదాలకు జై కొడుతున్న ప్రజలు
- ఎంపీ ఆదాల సమక్షంలో ...
  100 వడ్డెర కుటుంబాలు వైసీపీలో చేరిక
- వైసీపీలోకి మొన్న ముస్లింలు కుటుంబాలు..
- నేడు వడ్డెర సంఘియులు.



వివరాలు 2 లో

# ఊపందుకున్న టీడీపీ

- పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం
- జోష్ మీద తెలుగు తమ్ముళ్లు..
- ఎన్నికల్లో వైసీపీని ఢీకొట్టేందుకు సిద్ధంగా ఉన్న టీడీపీ
- ఎన్నికలు దగ్గర పడుతుండడంతో టీడీపీ అలెర్ట్

2

ప్రజాప్రశ్న ఆదివారం 15 అక్టోబరు 2023

# ఊపందుకున్న టీడీపీ

**ఓజిలి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** ఓజిలి మండలం లో తెలుగుదేశం పార్టీ సైకిల్ జోష్ నుశరవేగంతో దూసుకుపోతోంది. ఎన్నికలకు ఇంకా ఆరు నెలల సమయం ఉన్నప్పటికీ పార్టీ శ్రేణుల్లో ఉన్న హుషారును చూస్తుంటే ఎప్పుడు ఎన్నికలు జరిగినా వైసిపి ప్రభుత్వాన్ని ఢీకొట్టడానికి తెలుగు తమ్ముళ్లు, ప్రజలు సిద్ధంగా ఉన్నట్లు కనిపిస్తున్నారు. అంతేకాదు. తమ అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుతో ఆగ్రహించిన తెలుగు తమ్ముళ్లు ఎన్నికలపై దృష్టి పెట్టారు.సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ ఓజిలి మండలం తెలుగుదేశం పార్టీ టిడిపి శ్రేణుల్లో ఊపందుకుంది. కొన్నాళ్లపాటు నిస్తేజంగా ఉన్న టిడిపి చంద్రబాబు నాయుడు మీద అక్రమ కేసులతో జైలుకు పంపించడంతో ప్రజల్లో పార్టీపై విశ్వాసం పెరిగింది . తమ నాయకుడు ఏ తప్పు చేయకపోయినా కేవలం రాజకీయ కక్షతో పోలీస్ వ్యవస్థను అడ్డుపెట్టుకొని కక్ష సాధింపు చర్యలతో వైసిపి వ్యవహరిస్తున్న తీరుపై తెలుగు తమ్ముళ్లు మండిపడుతున్నారు. అక్రమ కేసులు తమ నాయకుడిని ఏమి చేయలేవని న్యాయస్థానాల్లో తీర్పు తమ అధినేతకు అనుకూలంగా వస్తుందని న్యాయం గెలుస్తుందని కడిగిన ముత్యంలో బయటకు వస్తారని విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. దీంతో తెలుగు తమ్ముళ్లు దేవాలయాల్లో, చర్చిల్లో, మసీదుల్లో , అనేక దేవాలయాల్లో ప్రార్థనలు చేసి తమ నాయకుడు నారా చంద్రబాబు నాయుడు ఆరోగ్యంగా ఉండాలని మళ్లీ ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిని చేయాలని ఆ దిశగా ఓజిలి మండలం తెలుగు తమ్ముళ్లు ముందుకు సాగుతున్నారు. ఇంటింటికి వెళ్లి తమ అధినేత అక్రమ అరెస్టును ప్రజలకు తెలియజేస్తూ ప్రజలను ప్రసన్నం చేసుకుంటున్నారు. సులూరుపేట నియోజకవర్గం లోని ఓజిలి మండలంలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం మాజీ ఎంపీ నెలవలసుబ్రహ్మణ్యం సారధ్యంలో రానున్న ఎన్నికల్లో భారీ మెజార్టీ తెచ్చేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేసి తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం వచ్చేలా తెలుగు తమ్ములు కృషి చేస్తున్నారు. అంగబలానికి, అర్థబలానికి లోటులేకుండా.అధికారంలో లేనంతమాత్రాన అంగబలానికి, అర్థబాలానికి లోటులేదని ఓజిలి టీడీపీ తమ్ముళ్లు నిరూపిస్తోంది. ప్రభుత్వ విధానాలను ప్రజలకు తెలుపుతూ ప్రభుత్వంపై ప్రజలు ఎంత వ్యతిరేకతతో ఉన్నారో అర్థమవుతోందని, తన రాజకీయ జీవితంలో ఇంత వ్యతిరేకతను మూటగట్టుకున్న ప్రభుత్వాన్ని చూడలేదని తెలుగు తమ్ముళ్లు అంటున్నారు. ఇదే జోష్‌ను కొనసాగిస్తూ అధికారం కైవసం చేసుకునే దిశగా పరుగులు తీస్తున్న సైకిల్‌ను అడ్డుకునేవారే లేరని సీనియర్ రాజకీయవేత్తలుసైతంఅభిప్రాయపడు తున్నారు.ఎప్పటికప్పుడు పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రానున్న ఎన్నికలకు సమయత్వం చేస్తున్నారు.

# ప్రతి ఇంట్లోనూ మంచే కనిపిస్తోంది వైనాట్ 175 సాధ్యమే అనిపిస్తుంది

**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి లక్ష్యానికి అనుగుణంగా వై నాట్ 175 లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేస్తామనిఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్, తిరుపతి జిల్లా వైసీపీ అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గవైసీపీసమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం వాకాడు లోనీ నేదురుమల్లి స్వగృహం లో జరిగిన మీడియాతో రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వై నీడ్స్ జగన్ ఏపీ, బస్సు యాత్రలను విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. మరో 6నెలల్లో జరిగే ఎన్నికల్లో వై నాట్ 175 నినాదాన్ని వైయస్సార్‌సీపీ ఎత్తుకుంది. చాన్నాళ్లుగా ఇదే మాట చెబుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్.. రివ్యూ మీటింగ్‌లోనూ ఇదే పునరుద్ఘాటించారు. క్యాంపు కార్యాలయంలో పార్టీ రీజనల్ కో%--%ఆర్డినేటర్లు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు, ఎమ్మెల్సీలతో సమావేశమైన సీఎం.. జగనన్న ఆరోగ్యసురక్ష, ఎందుకు ఆంధ్రాకి జగనే కావాలి? పేరుతో ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలమీద నెలరోజుల పాటు ప్రచారం నిర్వహించాలని దిశానిర్దేశం చేశారు అనీ ఆయన చెప్పారు.

### వచ్చే ఆరు నెలలు కీలకం

ఇన్నిరోజులు మనం బాగా చేశాం కదా, వచ్చే ఆరు నెలలు సరిగా పనిచేయకపోయినా పర్వాలేదు అనే భావన సరికాదు. వచ్చే ఆరునెలలు ఎలా పనిచేశామన్నది చాలా ముఖ్యమైన విషయం. ఇది మనసులో పెట్టుకుని ప్రతి అడుగూ ముందుకు పడాలి. జగనన్న చెప్పినట్లు 175 కి 175 స్థానాల్లో గెలుపు ఎందుకు సాధ్యం కాదు? వైనాట్ 175. ఇది సాధ్యమే. క్షేత్రస్థాయిలో అందుకు తగ్గ సానుకూల పరిస్థితులు ఉన్నాయి కాబట్టే, ఇది సాధ్యం. క్షేత్రస్థాయిలో మనం అంత బలంగా ఉన్నాం కాబట్టే.. ప్రతిపక్షాలు ఒంటరిగా పోటీచేయలేక, భయపడి పొత్తులకు వెళ్తున్నాయి అనీ ఏద్దేవా చేశారు.

### జగనన్న ఆరోగ్య సురక్ష ఓ అద్భుతం

ఆరోగ్య సురక్ష చేపడుతున్నాం. ఆరోగ్య పరంగా ప్రతి ఇంటినీ జల్లెడపడతాం. ప్రతి ఇంట్లోనూ ఉచితంగా ఉచితంగా మందులు, పరీక్షలు చేస్తాం. గుర్తించిన వారికి చేయూతనిచ్చి వారికి మెరుగైన చికిత్సలు అందిస్తాం. నయం అయ్యేంతవరకూ విలేజ్ క్లినిక్, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌తో వారికి చేయూతనిస్తాం. ఇది కూడా మరొక విప్లవాత్మకమైన కార్యక్రమం. ఇందులో ప్రజా ప్రతినిధులను, పార్టీ శ్రేణులను మమేకం చేస్తాం.మొత్తం 5 దశల్లో జగనన్న సురక్షకార్యక్రమం జరుగుతుంది. జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపుల్లో ఎమ్మెల్యేలు తప్పనిసరిగా పాల్గొనాలి. అలాగే నవంబర్ చివరి నాటికి గడప గడపకూ కార్యక్రమాన్ని పూర్తిచేయాలి. ఆ తర్వాత మిగిలిన కార్యక్రమాల్లో మమేకం కావాల్సి ఉంటుంది. ఎందుకు ఆంధ్రాకి జగనే కావాలి అన్న కార్యక్రమంలో నాలుగేళ్లకు పైగా ఆ గ్రామంలో జరిగిన అభివృద్ధిని చాలా స్పష్టంగా చూపిస్తాం అనీ రామ్ కుమార్ రెడ్డి తెలిపారు.

-తిరుపతి జిల్లాలోని 7 నియోజకవర్గంలో వైయస్సార్సీపి విజయం తథ్యం

తిరుపతి జిల్లాలోని 7 నియోజకవర్గంలో వైయస్సార్సీపి పార్టీ రాబోయే ఎలక్షన్లో ఘన విజయం సాధించి తిరిగి జగన్మోహన్ రెడ్డి ఆంధ్ర రాష్ట్రానికి ముఖ్యమంత్రి అవుతారని ఇది ప్రజల కోరికని రామ్ కుమార్ రెడ్డి చెప్పారు. 2019 ఎన్నికల్లో 151 సీట్లు గెలిచి ప్రజలకు ఇచ్చిన మేనిఫెస్టో హామీల్లో 99 శాతం పూర్తి చేసి జగనన్న మాటలు నిలబెట్టుకున్నారు అనీ తెలిపారు.ప్రజల్లోకి వైసీపీ ప్రజా ప్రతినిధులు, వైసీపీ శ్రేణులు ధైర్యంగా వెళ్లి ఇది ఈ ప్రభుత్వం చేసిన కార్యక్రమాలు ఇచ్చిన మాట నెరవేర్చడమైనదని తెలియజేస్తూ ముందుకు వెళ్ళాలి అనీ ఆయన సూచించారు.

### అక్టోబర్ 26 నుండి ప్రజల సమస్యలు తెలుసుకొనేందుకు ప్రజా క్షేత్రం లోకి

ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే వాటిని తెలుసుకోవడానికి అక్టోబర్ 26 తేదీ నుండి ప్రతి మండలలోని మండలస్థాయి నాయకులతో కలిసి ప్రతి సచివాలయంలో ఒక రాత్రి గడుపుతాము అనీ ఆయన చెప్పారు. రాబోయే ఎన్నికల్లో వై నాట్ 175 అనే మా నినాదంతో ఆంధ్ర రాష్ట్రంలో ప్రజల వద్దకు వెళ్లి మేము చేసిన పనులు వివరించి ప్రతి నియోజకవర్గంలో వైయస్సార్సీపి పార్టీ జెండా ఎగురుతుందని వెల్లాడించారు.ప్రజలు మా మీద ఉంచిన నమ్మకాన్ని నెరవేరుస్తూ ప్రజలకి అంకితమైన వైసీపీ పార్టీ రాబోయే ఎన్నికల్లో ఘన విజయం సాధిస్తుందని గట్టి నమ్మకముతో ముందుకు వెళ్తున్నామని రామ్ కుమార్ రెడ్డి చెప్పారు.వెంకటగిరిలో శ్రీ పోలేరమ్మ అమ్మవారి జాతరలో ఆర్డివో కిరణ్ కుమార్, డీ ఎస్పీ సూర్య నారాయణ రెడ్డి సేవలకు ధన్యవాదాలు.రెండు వారాల క్రితం వెంకటగిరిలో జరిగిన శ్రీ పోలేరమ్మ అమ్మవారి జాతర దిగ్విజయంగా విజయవంతం అయ్యింది. గూడూరు ఆర్డివో కిరణ్ కుమార్ అహర్నిశలు శ్రమించారు. తనతో కలిసి జాతరలో జరుగుతున్న అన్నీ ఏర్పాటుల్లో ఆర్డివో మమేకం అయ్యి శ్రమించారు అనీ రామ్ కుమార్ రెడ్డి తెలిపారు. అదేవిధంగా గూడూరు డీఎస్పీ సూర్య నారాయణ రెడ్డి కుడా జాతరలో బందోబస్తూ చేపట్టి కీలక పాత్ర పోషించారు అనీ చెప్పారు.జాతర దిగ్విజయం జరగడానికి ముఖ్య పాత్ర పోషించిన గూడూరు ఆర్డివో కిరణ్ కుమ ర్,గూడూరు డీఎస్పీ సూర్యనారాయణ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము అనీ రామ్ కుమార్ రెడ్డి అన్నారు.పనిచేసే అధికారుల చేత ప్రజలకు పనులు చేయించుకోవాలిలిగూడూరు డివిజన్ స్థాయి అధికారులైన ఆర్డివో కిరణ్ కుమార్, గూడూరు డీ ఎస్పీ సూర్య నారాయణ రెడ్డి లు గొప్ప అధికారులు, పని చేసే అధికారులు అలాంటి వారి దగ్గర ప్రజలకు పనులు చేయించుకోవాలి, అలాంటి అధికారులు దొరకడం మన అదృష్టం అనీ రామ్ కుమార్ రెడ్డి తెలిపారు.

# నెల్లూరు రూరల్ వైసీపీలో... ఫుల్ జోష్!

- ఉమ్మడి ఏపీ వడ్డెర సంఘం మాజీ ఉపాధ్యక్షులు బండి వెంకట ప్రసాద్
- నెల్లూరు రూరల్లో ఢీలా పడుతున్న టీడీపీ – అయోమయంలో టిడిపి
- పార్టీలు చేరిన ప్రతి ఒక్కరికి అండగా ఉంటా
- ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి



**నెల్లూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వైఎస్ ఆర్సిపిలోకి వలసల జోరు ఫుల్ జోష్ గా ఉంది. నెల్లూరు నియోజకవర్గంలో జరుగుతున్న కోట్లాది రూపాయల అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అండగా ఉండేందుకు నెల్లూరు రూరల్ ప్రజలు దూకుడుగా వైసీపీలో చేరుతున్నారు. ప్రతిపక్ష రాజకీయ పార్టీ నుండే కాకుండా వివిధ కుల సంఘాల నుండి కూడా అధిక సంఖ్యలో ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి నాయకత్వానికి జై కొడుతున్నారు. వైఎస్ఆర్సిపిలో చేరుతున్న వారందరూ ఎంపీఆదాల ప్రభాకర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా సంఘీభావం తెలపడం విశేషం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వడ్డెర సంఘం మాజీ ఉపాధ్యక్షులు బండి. వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుండి 100 వడ్డెర వర్గానికి చెందిన కుటుంబాలు నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇంచార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి కి మద్దతు తెలుపుతూ వైఎస్ఆర్సిపిలో చేరారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని ఇందిరమ్మ కాలనీ, చలపతి నగర్, బీవి నగర్,రామకోటయ్య నగర్, జ్యోతి నగర్, తదితర ప్రాంతాల నుండి 100 వడ్డెర కుటుంబాలు ఆదివారం ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి కార్యాలయంలో ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్సిపి కండువా కప్పుకున్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇంచార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆకర్షితులై ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మద్దతుగా, ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డికి అండగా నెల్లూరు రూరల్ లో వైఎస్ఆర్సిపి రెపరెపలాడేందుకు, రానున్నా ఎన్నికల్లో గెలుపే అజెండాగా పని చేయడం జరుగుతుందని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డిగారి సమక్షంలో పార్టీలో చేరిన వడ్డెర సంఘీలు పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డికి మద్దతుగా తనకు అండగా నిలబడేందుకు ముందుకు వచ్చి వైఎస్ఆర్సిపిలో చేరిన ప్రతి ఒక్కరికి తాను అన్ని విధాల అండగా ఉంటానని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డిగారు స్పష్టం చేశారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి వైఎస్ఆర్సిపిలో చేరిన 100 కుటుంబాల వడ్డెర సంఘీయులకు వైఎస్ఆర్సిపి



జెండా కప్పి పార్టీలోకి సాదరంగా, ఆప్యాయంగా ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వడ్డెర సంఘీయులకు ఏ అవసరం వచ్చినా తాను అన్ని విధాల సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని వైఎస్ఆర్సిపి చేరిన వడ్డెర సంఘాలు ఉద్దేశించి ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో వడ్డెర సంఘీలకు అధిక ప్రాధాన్యతనిచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని పార్టీలో చేరిన బండి వెంకటప్రసాద్ వ్యాఖ్యానించారు. 2024 సంవత్సరంలో జరిగే ఎన్నికలలో నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుండి ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించి ముఖ్యమంత్రికి బహుమతిగా అందిస్తామని వడ్డెర సంఘియులు స్పష్టం చేశారు.నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి సహకారంతో వడ్డెర సంక్షేమ సంఘం నాయకులు మళ్లీ శ్రీనివాసులు, గుంజి సుధాకర్, పల్లాపు మస్తానయ్య, తురక మల్లికార్జున్, మల్లి నవీన్ బాబు, మల్లి చిన్న అంకయ్య, ఇర్ష అంకయ్య, మల్లి భారతి, తురక శ్రీదేవి, మల్లి శ్రీహరి, మల్లి బాలాజీ తదితరులు వైఎస్ఆర్సిపి పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు పాలకీర్తి రవికుమార్, సయ్యద్ మొబినా, నరసింహరావు, చెరుకూరి మధు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గూడూరులో ప్రశాంతంగా జండా ఉత్సవాలు

- చిన్న వివాదం కూడా లేకుండా పోలీస్ శాఖ చర్యలు
- డీఎస్పీ సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో జండా సక్సెస్



**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** తిరుపతి జిల్లా గూడూరులో అంగరంగ వైభవంగా జరిగే జెండా ఉత్సవాలు ఏడాది గ్రాండ్ సక్సెస్ అయ్యాయి. ఇప్పటివరకు జరిగిన జెండా ఉత్సవాల్లో చిన్నపాటి వివాదమైనా ఒకటి రెండు చోటు చేసుకునేవి. అయితే ఈసారి మాత్రం ఎటువంటి వివాదం లేకుండా జెండా ఉత్సవాలు ప్రశాంతంగా జరిగాయి. పట్టణం మొత్తం మీద పదుల సంఖ్యలో జెండా ఉత్సవాలు జరిగినా పోలీసులు ఎటువంటి గొడవలు లేకుండా జెండా ఉత్సవాలను సమర్ధవంతంగా నిర్వహించగలిగారు. గూడూరు డిఎస్పి సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో చిన్నపాటి గొడవ కూడా జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. వివాదాలకు కారణమయ్యే రౌడీ షీటర్ లను ముందుగానే బైండ్ ఓవర్ చేసుకున్నారు. దీంతోపాటు 300 మంది పోలీసులు జండా ఉత్సవాల విధుల్లో పాల్గొన్నారు. అక్కడక్కడ స్వల్ప వివాదాలు జరిగే పరిస్థితి తలెత్తినా పోలీసులు కఠినంగా వ్యవహరించి వాటికి అడ్డుకట్ట వేయగలిగారు. దీంతో జండా ఉత్సవాలు ప్రశాంతంగా జరిగాయి. జిల్లాతో పాటు రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన సందర్శకులు ప్రశాంత వాతావరణంలో జండా ఉత్సవాలను తిలకించగలిగారు. దీంతో పట్టణ ప్రజలు పోలీసులకు కృతజ్ఞతలు చెప్తున్నారు.

## దివ్యాంగులకు కూరగాయలు, గుడ్లు పంపిణీ.



**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** తిరుపతి జిల్లా గూడూరు జనవిజ్ఞాన వేదిక, గూడూరు వారి ఆధ్వర్యంలో జే.వి.వి. ప్రధాన కార్యదర్శి నాగరాజు దాతృత్వంలొ గాంధీ స్మారక పాఠశాల నందు ముఖ్య అతిధి భారత్ పెట్రోలియం సూపరింటెండెంట్ డాక్టర్ కుడుములు నారాయణ చేతులమీదుగా 20మంది దివ్యాంగులకు కూరగాయలు, గుడ్లు పంపిణీ చేయడమైనది. నారాయణ మాట్లాడుతూ నేటి ప్రోగ్రాం కి దాతగా వ్యవహరించిన నాగరాజు ని అభినందించారు. గూడూరు జే.వి.వి సమాజానికి ఉపయోగ పడే ఎన్నో మంచి కార్యక్రమాలు చేస్తున్నారని నేనుకూడా జే.వి.వి. ద్వారా అనేక కార్యక్రమాలు చేశానని ఇకనుండి ప్రతి నెల జూలై మాసంలో నేనే దాతగా వ్రవహరిస్తానని తెలిపారు. జే.వి.వి. లాంటి సంస్థలు సమాజానికి చాలా అవసరముందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జే.వి.వి. అధ్యక్షులు వేగూరు రాజేంద్రప్రసాద్, చెంచునారాయణ, పురుషోత్తమ రావు, గుర్రం విజయ్ బాబు, రాధయ్య, కటకం శ్రీను, నక్కా గోపి, సుబ్రహ్మణ్యం, సుధీర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయానికి సంకెళ్లు పేరిట టీడీపీ నేతల నిరసన

**నాయుడుపేట ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్ నిరసిస్తూ న్యాయానికి సంకెళ్లు పేరిట ఆదివారం సాయంత్రం నాయుడుపేట పట్టణంలో మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు చేతులకు తాళ్లు కట్టుకుని నిరసన తెలియజేశారు.



# రాష్ట్ర భవిష్యత్తు కోసం మరో స్వాతంత్ర్య పోరాటం చేయాల్సిందే...!

- న్యాయానికి సంకెళ్ళా?
- అన్యాయం చట్టమైతే తిరుగుబాటు కర్తవ్యం కావాల్సిందేనంటున్న ఫైర్ బ్రాండ్ సుధారెడ్డి
- సుధమ్మకు బాసటగా నిలిచిన బీసీలు
- బీసీలు రాకతో బలపడుతున్న దేశం
- ఇంటింటా ప్రచార కార్యక్రమంలో కథం తొక్కిన పార్టీ శ్రేణులు
- ఫైర్ బ్రాండ్ సుధా రెడ్డికి ఘన స్వాగతం పలికిన ప్రజలు
- ఫైర్ బ్రాండ్ సుధా రెడ్డికి ఘన స్వాగతం





**చంద్రగిరి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని కార్యక్రమాన్ని చేపట్టిన టిడిపి ఫైర్ బ్రాండ్ పులివర్తి సుధారెడ్డికి, చిన్నగొట్టిగల్లు మండల కన్వీనర్ బెల్లంకొండ మురళి, మండల మహిళా అధ్యక్షురాలు చిట్టెమ్మ, జనసేన పార్టీ మండల కన్వీనర్ జశ్వంత్ ల ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొని బాణాసంచాలను పేలుస్తూ పుష్ప గుచ్ఛాలను అందించి ,మహిళలు మంగళ హారతులతో బ్రాహ్మరధం పట్టేలా ఘన స్వాగతం పలికారు.రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ మరో స్వాతంత్ర పోరాటం చేయాల్సిందేనని తెలుగుదేశం పార్టీ చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి అన్నారు. ఆదివారం చిన్నగొట్టిగల్లు మండలం భాకరాపేట పంచాయతీలో మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని కార్యక్రమాన్ని టిడిపి ఫైర్ బ్రాండ్ పులివర్తి సుధారెడ్డి చేపట్టారు. ఈ సందర్భంగా ఫైర్ బ్రాండ్ సుధా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు మూడుసార్లు ముఖ్యమంత్రిగా సేవలందించిన నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు ముమ్మాటికీ రాజకీయ కుట్రేనని అన్నారు. న్యాయస్థానాలపై తనకు అపారమైన నమ్మకం, గౌరవం ఉందనా



న్రు. కానీ నారా చంద్రబాబు నాయుడుకు వేసిన సంకెళ్లు మాత్రం ముమ్మాటికీ న్యాయానికి సంకెళ్లు గా మారిందన్నారు. ప్రతిపక్షాల పై ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును చూస్తే అన్యాయం చట్టంగా మారిందని,చేటు కాలానికి చెడు బుద్ధి అన్నట్లుగా అన్యాయం చట్టం అయితే ప్రజలకు తిరుగుబాటు కర్తవ్యంగా మారుతుందని ఫైర్ బ్రాండ్ సుధా రెడ్డి ప్రభుత్వంపై మండిపడ్డారు.రాష్ట్రంలో ఉన్న అన్ని పార్టీలు తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం మద్దతునిస్తున్నట్లు ఆమె తెలిపారు. అనంతరం మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని కార్యక్రమాన్ని చేపట్టిన పులివర్తి సుధా రెడ్డికి బడుగు బలహీన వర్గాల వారు ఆమెకు బాసటగా నిలిచి సంపూర్ణ మద్దతు పలకడంతో మంచి జోష్ మీద ఉపందుకున్నది. 2024లో అధికారంలోకి రానున్నది తెలుగుదేశం పార్టీనే అని తెలుపుతూ,చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే గా పులివర్తి నానికి ఒకసారి అవకాశం ఇవ్వాలని కోరడంతో ప్రజలు స్వచ్ఛందంగా తమ సంపూర్ణ మద్దతును తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు,కార్యకర్తలు , మహిళలు, యువత,తదితరులు పాల్గొన్నారు.

# నిజాయితీ అధికారిపై నిందల మోపద్దు

- అసత్యపు ఆరోపణలు చేసేవారికిభగవంతుడు తప్పక శిక్ష విధిస్తాడు
- అభివృద్ధి పనులు చేసేదేవరో ప్రజలకు బాగా తెలుసులి
- ఆర్డీవో కిరణ్ కుమార్ పై అసత్యపు ఆరోపణలు చేస్తే భగవంతుడు తప్పక శిక్ష విధిస్తాడు
- మల్లాంలోని శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ స్వయంభువు శ్రీ సుబ్రహ్మణ్యే శ్వరస్వామి దేవస్థానం ఆక్రమణలు తొలగించిన దీరుడు ఆర్డివో
- దేవస్థానం ఆక్రమణల తొలగింపులో చీరు వ్యాపరులు నష్ట పోయారు అంటూ విమర్శలు చేయడం హాస్యాస్పదం
- చీరు వ్యాపారులు కాదు మద్యం, కల్లు, గంజాయి దుకాణ దారులు
- పవిత్రమైన దేవస్థానం వద్ద మద్యం విక్రయాలు వల్ల భక్తులు ఇబ్బందులు పడుతున్నారు
- శ్రీవల్లీ దేవసేన సమేత శ్రీ స్వయంభువు శ్రీ సుబ్రహ్మణ్యే శ్వరస్వామి దేవస్థానం ఆక్రమణలు తొలగించడంతో బ్రహ్మొత్సవాలు ఘనంగా జరిగాయి
- ఈ ఘనత అభివృద్ధి ప్రధాత గూడూరు ఆర్డివో కిరణ్ కుమార్ కె చెందుతుంది
- ఆర్డివో వెంకటగిరి పోలేరమ్మ జాతర లో, వల్లీ దేవసేన సమేత శ్రీ స్వయంభువు శ్రీ సుబ్రహ్మణ్యే శ్వరస్వామి బ్రహ్మొత్సవాలు లో అహర్నిశలు శ్రమించారు
- మల్లాం అభివృద్ధికి కంకణబద్ధులై పనిచేస్తున్న ఆర్డీవో సేవలు ప్రశంసనీయం:మల్లాం ఆలయ చైర్మన్ చిల్లకూరు సాయికుమార్ రెడ్డి.

**చిట్టమూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) :** చిట్టమూరు మండలం మల్లాంలోని వల్లీ,దేవసేనా సమేత స్వయంభు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ



అభివృద్ధికి వారధిగా,ఆధ్యాత్మిక కేంద్రంగా రూపకల్పనకుసారధిగాగూడూరు ఆర్డీవో ఎం కిరణ్ కుమార్ పనిచేశారని,చేస్తున్నారని ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ చిల్లకూరు సాయి కుమార్ రెడ్డి పేర్కొన్నారు. దేవస్థానం లో జరిగిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాటకు కట్టుబడిపని చేసేదికొందరు.కంకణ బుద్ధ లై పనిచేసేది మరికొందరు ఈ రెండింటికి కట్టుబ డిమల్లాం ఆలయాన్ని,పంచాయతీని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేం దు కుచిత్తశుద్ధితో,అంకిత భావంతో అభివృద్ధిలో నిర్మాణాత్మకంగా అడుగడు గునా క్రియాశీలక పనితీరుతో అనతి కాలంలోనే అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న ఆర్డీవోసేవలుప్రశంసనీయమన్నారు. కల్లు,మందుబాబు లు,అసా ంఘిక కార్య క్రమాలకు అడ్డగా నెలకొన్న మల్లాం ఆలయ పరిసర ప్రాంతాలను చిటికలో ఖాళీ చేయించి మల్లాం ఆలయాన్ని ఆధ్యాత్మిక పవిత్ర పుణ్యక్షేత్రంగా చరిత్రలో నిలిపేందుకు ఆయన చొరవ,కృషిఎనలేనిద న్నారు. 2023 శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా,కనీవినీ ఎరుగని రీతిలో అంగరంగ వైభవంగానిర్వహించడంలో ఆర్డీవో నిర్ణయాత్మకశక్తి ఎనలేనిద న్నారు. వెంకటగిరి పోలేరమ్మ జాతర ఏర్పాట్లలో బిజీగా ఉన్నా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో నిత్యం పాల్గొని, జయప్రదం చేయడంలో ఆర్డీవో సహకారంఅనన్యసామాన్యమన్నారు.మల్లాం ఆలయాన్ని చారిత్రాత్మక, ఆధ్యాత్మిక కేంద్రంగా అన్ని హంగులతో తీర్చిదిద్దేందుకు కీలక పాత్ర పోషిస్తూ,శక్తివంచన లేకుండా అభివృద్ధేధ్యేయంగా,అంతఃకరణ శుద్ధితో పనిచేస్తున్న గూడూరు ఆర్డీవో ఎం కిరణ్ కుమార్ కు మల్లాం ప్రజలు,ఆలయ కమిటీ,స్వామి సేవకులు,భక్తులు రుణపడి ఉంటారన్నారు.

ప్రజాప్రశ్న ఆదివారం 15 అక్టోబరు 2023

# రాష్ట్రాన్ని పాలిస్తుంది అవినీతిపరులు - న్యాయానికి సంకెళ్లు!





- పిచ్చి జగన్ నియంతృత్వ పోకడలకుసంకెళ్లు వేసుకొని నిరసన
- జగన్ కు మంచి బుద్ధి ప్రసాదించాలి భగవంతుని వేడుకొన్న మాజీ ఎమ్మెల్యే

**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** వైకాపా ప్రభుత్వం నీతిమం తులకు సంకెళ్లు వేసి జైలుకు పంపుతోందని మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పేర్కొన్నారు. చంద్రబాబు ఆరోగ్యం మెరుగుపడాలని, కడిగిన ముత్యముల ఆయన బయటకు రావాలని,రాబోయే ఎన్నికల్లో చంద్రబా బునాయుడిని ముఖ్యమంత్రిని చేసి జగన్ని తిరిగి జైలుకి పంపుదామని ఆయన కోరారు.స్కిల్ స్కాంలో టీడీపీ చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పిలుపునిచ్చారు.ఆదివారం గూడూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్ నిరసిస్తూ న్యాయానికి సంకెళ్లు పేరిట ఆదివారం సాయంత్రం మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో నారా చంద్రబాబు నాయుడు అక్రమ రిమాండ్ కునిరసనగానిజాయితీ పై కక్ష గట్టి న్యాయానికి సంకెళ్లు వేసిన ఈ ప్రభుత్వ తీరుకు నిరసనగాచంద్రబాబు కి మద్దతుగాన్యాయానికి సంకెళ్లు అనే కార్యక్రమంలో భాగంగా.తన నివాసం వద్ద సంకెళ్లు వేసుకుని ఈ సైకో ప్రభుత్వం తీరుపై నిరసన తెలిపారు.తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి చేతులకు తాళ్లు కట్టుకుని నిరసన తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ . రెడ్డి పరిపాలనలో అన్ని అక్రమాలే అని అన్నారు. చంద్రబాబు నాయుడు 74 ఏళ్ల వయస్సులో కూడా 2047 విజన్ డాక్యుమెంట్ ను ప్రవేశ పెట్టారని, అలాంటి వ్యక్తిని 36 రోజులు జుడీషియల్ రిమాండ్ లో వుంచారని తెలిపారు. బాబుతో మేము అంటూ దేశవిదేశాల్లో ప్రజలు అండగా నిలబడ్డారని గుర్తు చేశారు. నాలుగున్నరేళ్లుగా అక్రమాలు చేసిన జగన్ చివరకు చంద్రబాబును టార్గెట్ చేసి, జైలుకు పంపిన తర్వాత కూడా జగన్ కక్ష సాధించుకుంటున్నాడని మండిపడ్డారు. 72 కిలోల బరువుతో లోపలికి వెళ్లి, ఇప్పుడు 67 కిలోల బరువు తగ్గారని, డాక్టర్లు ఇవ్వాల్సిన హెల్త్ బులిటెన్ ను పోలీసులు, ఇతర అధికారులు ఇస్తున్నారని అన్నారు. చంద్రబాబుకు డీహైడ్రేషన్ అయ్యిందని వైద్యులే చెపుతున్నారని, చంద్రబాబు వున్న గదిలో ఫ్యాన్, కనీస సౌకర్యాలు లేకుండా చేశారని విమర్శించారు. కోర్టు చెపితే కాని చంద్రబాబుకు ఏ.సి సౌకర్యం ఇవ్వని దౌర్భాగ్యపు పరిస్థితి ఏర్పడిందని అన్నారు. జగన్ మోహన్ రెడ్డి పాలనలో ప్రజలంతా విసిగిపోయారని, మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ఎన్నికలు ఎప్పుడు వస్తాయా అని ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. చంద్రబాబుపై జగన్ తప్పుడు కేసులు పెట్టించడం తగదన్నారు. చంద్రబాబు అరెస్టులతో తెదేపాకు మరింత బలం పెరిగిందన్నారు. జగన్ అధికారంలోకి వచ్చాక నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోయాయన్నారు. అధికార పార్టీ నాయకుల భూదందాలు అంతేలేదన్నారు. విద్యుత్తు, ఆర్టీసీ ఛార్జీలు భారీగా పెంచా రన్నారు. సంక్షేమ పథకాల పేరుతో ఓ చేత్తో డబ్బులు ఇచ్చి మరో చేత్తో రెండింతల డబ్బు తిరిగి లాగుతున్నారన్నారు. తెదేపా అధికారంలోకి రాగానే జగన్ అక్రమాలపై విచారణ జరిపించి ఆయన ఆర్థిక నేరాలన్నీ బయటకు తీసి మళ్ళీ జైలుకు పంపిస్తారన్నారు.మద్య నిషేధం అమలు చేస్తామని చెప్పి జగన్ మాటతప్పారనిమండిపడ్డారు. ఈ కార్యక్రమంలో నాయకులు ,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# జగనాసురుడిని ఇంటికి పంపే వరకూ నిద్రపోవద్దు..

- 2024లో గెలుపే మన లక్ష్యం.సమీక్షలో టీడీపీ శ్రేణులు
- మాజీ మంత్రి నారాయణ పిలుపు

**నెల్లూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** నెల్లూరు నగరంలోని గోమతి క్యాంప్ కార్యాలయంలో 9,11,16,44,45,46,48 డివిజన్ల పార్టీ నాయకులతో మాజీ మంత్రి,నగర టీడీపీ ఇంచార్జి పొంగూరు నారాయణ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 2024 లో గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు. ప్రతి కార్యకర్తకి పార్టీ అండగా ఉంటుందన్నారు.పూజలు ఫలించి త్వరలోనే అధినేత బయటకు వస్తారని ఆశాభావం వ్యక్తపరిచారు. రాక్షస పాలన అందిస్తున్న జగన్ కి బుద్ధి చేప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలియజేసారు. ధైర్యాన్ని వీడకుండా మనోనిబ్బరంతో అధినేత క్షేమాన్ని అందరూ కోరాలని సూచించారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చిన ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని చెప్తూ వైసీపీ కి డిపాజిట్లు రాకుండా టీడీపీ కి ఓట్లు పడేటట్లు జనాభాను చైతన్య వంతుల్ని చేయాలని పిలుపునిచ్చారు. ప్రధానంగా దొంగ ఓట్లపై ప్రత్యేక దృష్టి సారించి వాటిని అడ్డుకుని వైసీపీ ఆగడాలకు కళ్లెం వేయాలని సూచించారు.

# చంద్రబాబుకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం

**నాయుడుపేట ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో మెరుగైన వైద్యం అందించాలని మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం డిమాండ్ చేశారు. చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ తెలుగుదేశం పార్టీ నాయుడుపేట పట్టణ అధ్యక్షులు కందల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మేము సైతం బాబు కోసం కార్యక్రమాన్ని నాయుడుపేట పట్టణంలోని 95వ బూతు జువ్వలపాలెంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుని తక్షణమే విడుదల చేయాలని అలాగే మెరుగైన వైద్య సేవ కోసం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. వైసిపి అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయుడుపేట పట్టణ ప్రధాన కార్యదర్శి నానా బాల సుబ్బారావు, తిరుపతి పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి బిరదవాడ నారాయణ,గూడూరు సుధీర్ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ మొండెం బాబు, నాయుడుపేట పట్టణ కార్యదర్శి మల్లాం రవి, తెలుగుదేశం పార్టీ నాయకులు మైలారి రాజశేఖర్,శ్రీపతి బాబు,పసల గంగా ప్రసాద్,గుంటూరు లక్ష్మయ్య,ఆళ్ళ రాజారెడ్డి,నిత్య కృష్ణారెడ్డి,అవధానం సుధీర్ ,ఇమ్మిడిశెట్టి వెంకటేశ్వర్లు, షేక్ రెహమాన్,పాజర్ల లోకనాథం, జివిఆర్ నాయుడు,లక్ష్మీ నరసయ్య నాయుడు,వెంగల్ రావు, కమలాకర్ నాయుడు ,షేక్ ఖలీల్ ,షేక్ సిరాజ్ ,నైనపగారి భానుతేజ,ఎం చరణ్ ,విటల్ ,కందుకూరు కిషోర్ , షేక్ కరిముల్లా మంజీరా శశి ,వినుకొండ ధనంజయ,మిడత సూరిబాబు,బల్లి ముత్యాలయ్య ,షేక్ సులేమాన్, వాకిరి వెంకటేశ్వర్లు,దిలీప్,వెంకీ జయప్రకాష్ ,చైతన్య , కొండూరు కృష్ణమూర్తి రాజు, పద్మమ్మ, అరుణమ్మ లలితమ్మ, కాంతమ్మ రాజమ్మ ,రవణమ్మ చెందేటి సుజాత ,మల్లీశ్వరి, తుపాకుల చెంగయ్య, మన్నూరు వెంకటేష్ ,మన్నూరు వంశీ ,షేక్ నజీర్, హరిప్రసాద్ ,తదితరులు పాల్గొన్నారు.



# గూడూరు ఆర్డీవో పై అసత్య ఆరోపణలు తగవు



- వైసీపీ యువనేత,మల్లాం మాజీ ఎంపీటీసీ తిరుమూర్ అశోక్ ధ్వజం
- ఆర్డీవో పై అసత్య ఆరోపణలు తగవు
- ఫ్యాక్టిరిల నుండి సిఎస్ ఆర్ నిధులు ఆర్డివో తీసుకోని వచ్చినట్లు నిరూపిస్తారా
- ఏ హెూటల్ నుండి డబ్బులు తీసుకున్నారో నిరూపించండి
- గ్రావెల్ మాఫియా వద్ద ఆర్డివో డబ్బులు వసూళ్లు చేసినట్లు నిరూపించండి.
- ఆధారాలు చూపకుండా సియం కు ఫిర్యాదు చేయడం బావ్యం కాదు
- ఆధారాలు చూపకుండా ప్రెస్ మీట్ లు పెట్టి విమర్శలు,

**అసత్యపు ఆరోపణలు చేయడం తగదు**

- మల్లాం మాజీ ఎంపీటీసీ తిరుమూర్ అశోక్ ధ్వజం

**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** అభివృద్ధి చేసే గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్‌పై వైఎస్ఆర్సిపిఎమ్మెల్యేచేస్తున్నఅసత్యఆరోపణల నుతీవ్రంగాఖండిస్తున్నట్లు చిట్టమూరు మండలం వైసీపీ యువ నేత, మల్లాం మాజీ ఎంపీటీసీ తిరుమూర్ అశోక్ ధ్వజం మెత్తరు.శనివారం అయన విలేకరుల సమావేశం మాట్లాడుతూ ఆర్డీవో కిరణ్ కుమార్గూడూరునియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి ప్రజా సంక్షేమకార్యక్రమాలు నచ్చకే రాజకీయ దురుద్దేశంతో ఆయనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారు. మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఫలితాలు అందరికీ చేరవేయడం అవినీతిని అక్రమ రవాణాలను అడ్డుకోవడం నేరమా అనీతెలిపారు.అభివృద్ధి చేసే అధికారులన్నా నీతి నిజాయితీగా పనిచేసే అధికారులన్న ఆయనకు నచ్చదు గతంలో కూడా గతంలో కూడా గూడూరు సబ్ కలెక్టర్ గా పని చేసిన రోనంకి గోపాలకృష్ణ నీ కూడా ఈ విధంగానే ఇబ్బంది పెట్టి ట్రాన్స్ఫర్ చేయించడం జరిగింది అనీ గుర్తు చేశారు. ఎవరు అవినీతి చేస్తున్నారో ఎవరు అభివృద్ధి చేస్తున్నారో గూడూరు నియోజకవర్గ ప్రజలు అంతా గమనిస్తూ ఉన్నారు. ఎమ్మెల్యే చేస్తున్న ఆరోపణలనుతీవ్రంగాఖండిస్తున్నాముఅన్నారు.ఆర్డీవో పై అసత్య ఆరోపణలు తగవు, అసలు ఏ ఫ్యాక్టిరిల నుండి సిఎస్ ఆర్ నిధులుఆర్డివో తీసుకోనివచ్చినట్లునిరూపిస్తారా!నిరూపించకుండా ఎలా ఆరోపణలు చేస్తారు అనీఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ హెూటల్ నుండి డబ్బులు తీసుకున్నారో నిరూపించండి అన్నారు.గ్రావెల్ మాఫియా వద్ద ఆర్డివో డబ్బులు వసూళ్లు చేసినట్లునిరూపించండి, ఆధారాలు చూపకుండా సియం కు పిర్యాదు చేయడం బావ్యం కాదుఅన్నారు. ఆధారాలు చూపకుండా ప్రెస్ మీట్ లు పెట్టి విమర్శలు, అసత్యపు ఆరోపణలు చేయడం తగదు అన్నారు. మల్లాం లోని సుబ్రహ్మణ్యం స్వామి ఆలయం ఎలా అభివృద్ధి చేశారో వచ్చి చూడండి అనీ కోరారు

ప్రజాప్రశ్న సోమవారం 16 అక్టోబరు 2023

## అవినీతి పార్టీలకు ప్రత్యామ్నాయంగా ఆమ్ ఆద్మీ పార్టీని ఆదరించండి !



**సూళ్లూరుపేట ప్రతినిధి( ప్రశ్న న్యూస్) :** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు ఆమ్ ఆద్మీ పార్టీ నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటి సభ్యులు డాక్టర్ ముద్దినేని వెంకటరమణమాట్లాడుతూ "అవినీతి సొమ్ముతో రాజకీయాలు చేసే పార్టీలనే ఆ పార్టీ కార్యకర్తలు నిస్సిగ్గుగా ప్రజల్లోకి తీసుకెళ్తునప్పుడు, దేశంలోనే ప్రజారంజకమైన పాలన అందిస్తూ ఆదర్శ ముఖ్యమంత్రిగా పేరు గాంచిన "అరవింద్ కేజ్రీవాల్" లాంటి నిజాయితీ గల వ్యక్తి స్థాపించిన ఆమ్ ఆద్మీ పార్టీని గర్వంగా ప్రజల్లోకి తీసుకుని వెళితే ఆదరణ తప్పకుండా వస్తుందన్న నమ్మకాన్ని వ్యక్తపరిచారు. ఆమ్ ఆద్మీ పార్టీ స్టేట్ ఇంచార్జ్ ఆర్.మణి నాయుడుఆదేశానుశారం ప్రతి ఇంటిపై ఆమ్ ఆద్మీ పార్టీ జెండా ఎగురవేయాలని, రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని తిరుపతి జిల్లా అధ్యక్షులు నీరుగట్టు నగేష్ పార్టీ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసారు. రానున్న ఎన్నికల్లో నియోజకవర్గంలో గెలుపు కొరకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూళ్లూరుపేట నియోజకవర్గ కన్వీనర్ పట్టపు రవి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్లో కూడా అవినీతిరహిత పాలనను తీసుకురావడం కొరకు ప్రజలు కూడా చీపురు గుర్తుకు ఓటు వేయాలని జిల్లా జాయింట్ సెక్రటరీ పాలేటి వెంకటస్వామిప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట మండల కన్వీనర్ బట్టేపాటి శివానందంవివిధ మండలాల కన్వీనర్లు మరియు నాయకులు పురుషోత్తం, నాగరాజు, రవిచంద్రలి తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క చాన్స్‌తో అధికారంలోకి వచ్చిన పార్టీ వైసిపీ

- సహజ వనరుల దోపిడీ కోసమే ఈ దగా
- ఆరోగ్య శిబిరాల ఆధార్ కార్డులతో దొంగ ఓట్లు సృష్టి
- జీరో ఇంటి నెంబర్ల సృష్టి కర్త చెవిరెడ్డి
- పోలింగ్ కేంద్రాలను మార్చటానికి అభూత కల్పనలు,వింత విన్యాసాలు
- ఓట్ల ప్రక్రియకు కేంద్రంగా ఎమ్మెల్యే కార్యాలయం
- తేదేపా ఎమ్మెల్యే అభ్యర్థిపులివర్తి నాని

**తిరుపతి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** వంచన ఒక్క ఛాన్స్ తో అధికారంలోకి వచ్చిన పార్టీ వైసీపీ అని చంద్రగిరి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. చంద్రగిరి నియోజకవర్గం తిరుపతి రూరల్ మండలం పుదిపట్ల పంచాయతీలోని చైతన్య పురం,అరుంధతిపురం దళితవాడలలో "మీ ఇంటికి మీ పులివర్తి నాని","బాబుతో నేను" కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి కరపత్రాలను పంచుతూ బాబు అక్రమ అరెస్టును వివరిస్తూ పులివర్తి నాని ముందుకు సాగారు. గ్రామ పొలిమేరల నుంచి నాయకులు, యువత బ్యాండ్ మేళాలతో, టపాసులు పేల్చుతూ నానికి స్వగతం పలికారు. మహిళలు మంగళ హారతులు పట్టి, దిష్టి తీసి ఆహ్వానించారు. గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ యువకుడు మంచి పాలన అందిసా డు అని జగన్ కి ఒక అవకాశం ఇచ్చి తమ భవిష్యత్తును తామే నాశనం కున్నమని ఆవేదన వ్యక్తం చేశారు. టిడిపి సానుభూతి గ్రామాల నుంచి పోలింగ్ బూత్లను మార్పు చేయటానికి ఎమ్మెల్యే చేయని అభూత కల్పనలు గాని,వింత విన్యాసాలుగాని వేరే ఎవరు చేయలేదని చెప్పారు. ఇదంతా ఎమ్మెల్యే తన కార్యాలయం నుంచే నిర్వహిస్తున్నా రన్నారు. ఎమ్మెల్యే ఏమి చేసినా 2024 ఎన్నికలలో చంద్రగిరిలో టిడిపి దే విజయం అని ,ఇది ప్రజల సమిష్ఠ కృషితోనే జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత, అభిమానులు పాల్గొన్నారు.



# అక్రమ తవ్వకాలపై ఆర్డీవో కన్నెర్ర!



అక్రమ తవ్వకాలపై ఉక్కు పాదం మోపిన ఆర్డీవో కిరణ్ కుమార్



- స్వయంగా నేనే వస్తా.. మైనింగ్ మాఫియా కట్టడి చేస్తా
- సూత్రధారులు, పాత్రధారులను కూడా వదిలేయలేదు
- అక్రమ తవ్వకాలపై గూడూరు ఆర్డీవో మెరుపు దాడులు
- పకృతి సంపదను కొల్లగొట్టే వారిని ఉపేక్షించేది లేదని స్పష్టం
- అక్రమ మైనింగ్ చేస్తున్న జెసిబి స్వాధీనం, నిందితుడు పరార్

**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** అక్రమ మైనింగ్ చేస్తున్న వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని గూడూరు ఆర్డీవో మీసాల కిరణ్ కుమార్ స్పష్టం చేశారు. అక్రమ తవ్వకాలపై అధిక ఫిర్యాదులు వస్తున్నాయని చెప్పిన ఆర్డీవో కిరణ్ కుమార్, ఇకపై అక్రమ తవ్వకాలను ఉపేక్షించేది లేదన్నారు. తిరుపతి జిల్లా చిల్లకూరు మండలం బూదనం రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 805లో గత కొద్దిరోజులుగా అక్రమ మైనింగ్ జరుగుతుంది. ప్రతిరోజు రాత్రి అక్రమ తవ్వకాలు చేపట్టి పల్ఫర్, క్వార్జ్ రాళ్లను బయటకు తీసి వేసి తవ్వకాలు జరిగనట్లు భ్రమింపజేసెలా పరిస్థితి కనిపిస్తున్నారు. ఈ సమాచారం అందుకున్న గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ రాత్రి సమయంలో కూడా స్వయంగా తవ్వకాలు జరుగుతున్న ప్రాంతానికి చేరుకున్నారు. అక్కడ ఉన్న ఓ జెసిబిని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూదనం ప్రాంతానికి చెందిన వ్యక్తి రాత్రి సమయాల్లో అక్రమ తవ్వకాలు జరిపి మైనింగ్ చేస్తున్నట్లు చెప్పారు. తాము ఇక్కడికి చేరుకునే సరికి పారారైనట్లు తెలిపారు. నిర్ణీత లక్ష్యంతో పేదలకు పంపిణీ చేసిన డికేటి భూముల్లో ఇలా తవ్వకాలు జరపడం చట్టరీత్యా నేరమని చెప్పారు. ఇలాంటి విషయాలపై తానే స్వయంగా తవ్వకాలు జరిగే ప్రాంతానికి వస్తానని చెప్పారు. కింది స్థాయి అధికారులు రాజకీయ పరమైన వత్తిళ్ళతో ఇబ్బంది పడుతున్నారు కనుక తాను రావాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు బూధనంలో స్వాధీనం చేసుకున్న జెసిపిని పోలీస్ స్టేషన్కు తరలిస్తామని దీని వెనుక ఎవరు ఉన్నా వారిపై కూడా చర్యలు తీసుకుంటామని చెప్పారు. గూడూరు డివిజన్ లో ప్రభుత్వ అనుమతులు లేకుండా క్వార్జ్,గ్రావెల్,సిలికా తవ్వకాలు చేపడితే చర్యలు తప్పవని ఆర్డీఓ కిరణ్ కుమార్ పలుసార్లు హెచ్చరిస్తున్నా యదేచ్ఛగా అక్రమార్కులు తవ్వకాలు చేపడుతున్నారు. అక్రమార్కుల పాలిట ఆర్ డి ఓ కిరణ్ కుమార్ సింహ స్వప్నంగా మారి అక్రమ తవ్వకాలకు చెక్ పెడుతున్నారు. ఈ క్రమంలో ఆదివారం గూడూరు డివిజన్ చిల్లకూరు మండలంలోని బూదనం గ్రామంలోఅక్రమంగా క్వార్జ్ తవ్వుతున్న స్తావరాలపై ఆర్డీఓ తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించివాహనాలను సీజ్ చేసి కేసు నమోదు చేశారు. ఇటీవల గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ వరప్రసాదరావు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆర్డిఓ కిరణ్ కుమార్, సిసి అఖిల్ బాధ్యతలను విస్మరించి అవినీతికి పాల్పడుతూ అక్రమార్కుల కు అండగా ఉంటున్నారని ఆరోపించిన విషయం విదితమే. ఈ క్రమంలో గూడూరు ఆర్డీవో డివిజన్లోని అన్ని మండలాల పరిధిలో అక్రమ తవ్వకాలు చేపడుతున్న వ్యాపారస్తులపై కన్నెర్ర చేసి దాడులు చేస్తున్న సంఘటనలపై ఆర్డీవో తన అధికారాలను పారదర్శకంగా చేపడుతూ అక్రమార్కుల గుండెల్లో నిద్రపోతున్నారనే చర్చ జరుగుతోంది. ప్రజలు స్వచ్ఛందంగా అక్రమ తవ్వకాలకు సంబంధించి సమాచారం ఇవ్వాలని కోరారు. పకృతి సంపదనం భావితరాలకు ఇవ్వాల్సిన ఆలోచన మాని వాటిని కొల్లగొట్టే పనిని ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ఈ దాడుల్లో ఆర్డీఓ సీ సీ అఖిల్, వీఆర్వో లు రమణయ్య, సుబ్రమణ్యం తదితరులున్నారు.

# భగత్ సింగ్ కాలనీలో భద్రతా చర్యలు చేపట్టండి

- నత్త నడకన పెన్నా రివిట్మెంట్ పనులు
- జనసేన నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్ బాబు



**నెల్లూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** నెల్లూరు నగరంలోని 53, 54 డివిజన్ల పరిధిలో ఉన్న భగత్ సింగ్ కాలనీలో జరుగుతున్న పెన్నా నది రివిట్మెంట్ పనుల్లో భాగంగా ముందస్తు భద్రత చర్యలు చేపట్టాలని జనసేన నెల్లూరు నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్ బాబు అన్నారు. ఆదివారం ఆయన జన సైనికులతో కలిసి రివిట్మెంట్ పనులు జరుగుతున్న ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత ఏడాది నవంబర్ నెలలో ఇదే ప్రాంతాన్ని తాము సందర్శించడం జరిగిందన్నారు. 3వేల పై చిలుకు ప్రజలు ఈ ప్రాంతంలో నివాసం ఉంటున్నారన్నారు. రివిట్మెంట్ పనులు జరుగుతున్న సందర్భంగా నదిలో పిల్లలు పడిపోయే ప్రమాదం జరుగుతుందని తాము ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామన్నారు. అయినా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఆరు నెలల క్రితం ఇద్దరు పిల్లలు ఆడుకునేందుకు వెళ్లి ఆ గుంటల్లో చిక్కుకున్నారని, వారిని రక్షించేందుకు వారి తల్లులు వెళ్లి మృత్యువాత పడ్డ విషయాన్ని ఆయన గుర్తు చేశారు. నాలుగు కిలోమీటర్ల మేర రివిట్టర్మెంట్ వాల్ కట్టాల్సి ఉండగా, కేవలం అర కిలోమీటర్ మాత్రమే పనులు ప్రారంభించారని, అవి కూడా నత్తనడకన సాగుతున్నాయని, అవి పూర్తి అయిన పాపాన పోలేదని విమర్శించారు. మరో నెలలో వర్షాకాలం ప్రారంభం అవుతుందని , సోమశిల నుంచి అధిక నీరు వచ్చే ప్రమాదం ఉందని, వెంటనే పనులు త్వరగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. వైసీపీ ప్రభుత్వం కక్ష సాధింపు రాజకీయాలు పక్కనపెట్టి ఓట్లు వేసిన ప్రజల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. వెంటనే సైడ్ వాల్ నిర్మాణం చేపట్టాలని, లేనిపక్షంలో జనసేన ఆధ్వర్యంలో భిక్షాటన చేసి అయినా , చందాలు దండి పనులు చేసేందుకు వెనకాడ బోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి షేక్ ఆలియా, నగర ప్రధాన కార్యదర్శి ఖంతర్, డివిజన్ ఇంచార్జిలు సుల్తాన్ బాషా , రాము, ఇంతియాజ్, వినయ్. జనసైనికులు తహసీన్, గణేష్, అఫ్రోజ్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాప్రశ్న సోమవారం 16 అక్టోబరు 2023

# 2024లో వైసీపీకి .. సంకెళ్లు తప్పవు



**నెల్లూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) :** 2024 వైసీపీ ప్రభుత్వానికి సంకెళ్లు తప్పవని జైలుకు పోవడం ఖాయమని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. ఆయన ఆధ్వర్యంలో ప్రభుత్వం నీతిమం తులకు సంకెళ్లు వేసి జైలుకు పంపుతోందని ఆయన పేర్కొ న్నారు. చంద్రబాబు ఆరోగ్యం మెరుగుపడాలని, కడిగిన ముత్యముల ఆయన బయటకు రావాలని,రాబోయే ఎన్నికల్లో చంద్రబా బునాయుడిని ముఖ్యమంత్రిని చేసి వైకాపా ప్రభుత్వాన్నితిరిగి జైలుకి పంపుదామని ఆయన కోరారు.స్కిల్ స్కాంలో టీడీపీ చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ చేతుకు సంకెళ్లు వేసుకునే నిరసన కార్యక్రమం చేపట్టారు. జనసంద్రంగా పోటెత్తిన జనంతో 32వ డివిజన్ లో చంద్ర బాబు నాయుడు కి మద్దతుగా సంఘీభావ సదస్సు ఆదివారం దిగ్విజయంగా సాగింది. వేలాదిమందితో కిక్కిరిసిన సభ. నారా చంద్ర బాబు నాయుడు కి మద్దతుగా ఆదివారం నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 32వ డివిజన్, డైకాస్ రోడ్డులో సంఘీభావ సదస్సు నిర్వహించిన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. చంద్రబాబు నాయుడుముఖ్యమంత్రి అయితే 18 సంవత్సరాల నిండిన ప్రతి మహిళకు ఆడబిడ్డ నిధి క్రింద నెలకు 1500 రూపాయలు నేరుగా మీ ఇంటికే చేరుతాయి అని ఆయన అన్నారు. తల్లికి వందనం పేరుతొ ఇంట్లో చదువుకొనే ప్రతి బిడ్డకు సంవత్సరానికి 15వేల రూపాయలు నేరుగా ఆ తల్లికే చేరుతాయని అని అన్నారు. 5 సంవత్సరాలల్లో 20 లక్షల ఉద్యోగాలు వస్తాయని తెలిపారు.. ఉద్యోగం వచ్చేంతవరకు నెలకు 3 వేల రూపాయల నిరుద్యోగభృతి కల్పిస్తారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జెన్ని రమణయ్య, తెలుగుదేశం జిల్లా మహిళా అధ్యక్షురాలు భూలక్ష్మి, తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ఎస్.సి. సెల్ ఉపాధ్యక్షులు నావూరు శైలేంద్ర బాబు, క్లస్టర్ ఇంఛార్జి మన్నేపల్లి రఘు, టీడీపీ నాయకులు తోట సునీల్, గోపి, పట్నం అరుణమ్మ, ఆఫ్జల్, మస్తాన్, షరీఫ్, శ్రీకుమార్, శివకుమార్, రాము, బాపూజీ, జహీర్, శీనయ్య, అక్బర్, ప్రసాద్, రత్నమ్మ, అబ్దుల్ కలాం, తేజ, నసీమ, కామాక్షి, ఫయాజ్, ఇంతియాజ్, విద్య, జి. వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు, అక్రమ కేసును నిరసిస్తూ వేలాదిమంది ప్రజలతో కలసి నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో న్యాయానికి సంకెళ్లు కార్యక్రమం నిర్వహించిన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి.వేలాది మంది ప్రజలు చేతులకి తాళ్లు కట్టుకొని న్యాయానికి సంకెళ్లా, నీతివంతమైన నాయకుడికి వేధింపులా అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు.**



## ఎంపీటీసీ సభ్యులు రఘురామరాజును పరామర్శించిన ఎమ్మెల్యే కిలివేటి



**ఓజిలి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** ఓజిలి మండలం ఆర్మేనిపాడు ఎంపీటీసీ సభ్యులు గుంట మడుగు రఘురామరాజును ఆదివారం సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పరామర్శించారు. రఘురామరాజు ఇటీవల గుండె సంబంధిత శాస్త్ర చికిత్స చేయించుకుని గూడూరు లోని ఆయన కుమారుని నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య వారి నివాసానికి చేరుకుని రఘురామరాజును పరామర్శించారు.ఆయన పూర్తి ఆరోగ్యంగా కోలుకొని ప్రజాక్షేత్రంలోకి రావాలని ఎమ్మెల్యే కోరారు. ఎమ్మెల్యే వెంట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తిరుపతి జిల్లా కార్యదర్శి ఒట్టూరు కిషోర్ యాదవ్,వైసీపీ ఓజిలి మండల కన్వీనర్ పాదర్తి హరినాథ్ రెడ్డి,మాజీ ఏఎంసీ డైరెక్టర్ నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఉన్నారు.

# 2024లో...జగన్ కి సంకెళ్లే తప్పదు

- బాబు నిర్దోషి అని ప్రపంచమంతా తెలుసు
- టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డిశ్రీనివాసులురెడ్డి
- నెల్లూరు గాంధీబొమ్మ సెంటర్ లో న్యాయానికి సంకెళ్లు కార్యక్రమం
- చేతులకి సంకెళ్లు.తాళ్లు కట్టుకొని వినూత్న నిరసన చేపట్టిన తెలుగు తమ్ముళ్లు



**నెల్లూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా.నారా లోకేష్ ఆదేశాల మేరకు మాజీ మంత్రి నగర నియోజకవర్గ ఇన్చార్జి పొంగూరు నారాయణ సూచనలతో.టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో.నెల్లూరు నగరం లోని గాంధీ బొమ్మ సెంటర్ వద్ద న్యాయానికి సంకెళ్లు అనే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సిటీ నియోజకవర్గ టిడిపి నాయకులు కార్యకర్తలు మహిళా నాయకురాలు చంద్రబాబు అభిమానులు పెద్ద సంఖ్యలో పాలొని చేతికి సంకెళ్లు తాళ్లు కట్టుకొని నిరసన తెలియజేశారు. జగన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు హెూరెత్తించారు. అనంతరం టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మీడియాతో మాట్లాడారు.మా ఓపిక నశిస్తే జగన్ తట్టుకోలేడన్నారు న్యాయానికి వైసీపీ సంకెళ్లు వేసిందన్నా రు.టిడిపి కార్యకర్తల ఓపిక నశిస్తే సీఎం జగన్ తట్టుకోలేరని.శాడిజం ఆలోచనలు జగన్మోహన్ రెడ్డి ఇప్పటికైనా ఆపాలని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి హెచ్చరించారు.ఒక్క పిలుపుతో వేలాది మంది కార్యకర్తలు గాంధీ బొమ్మ సెంటర్ కు చేరుకొని ప్రభుత్వానికి వ్యతిరే కంగా నినాదాలు చేశారు.రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్న చంద్రబాబు నాయుడు పై కక్ష కట్టి జైలుకు పంపారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.చేతికి సంకెళ్లు వేసుకొని నిరసన తెలిపారు.రాష్ట్ర ప్రజల విషయంలో.చంద్రబాబు విషయం లో సీఎం జగన్ శాడిస్ట్ ల వ్యవహరిస్తున్నారని ద్వజమెత్తారు.. చంద్రబాబుకి అనారోగ్య కారణాలు ఉన్నాయని తెలిసి కూడా.. ఆయన పట్ల అమానుషంగా ప్రవర్తిస్తున్నారని.. ఆయన ఆరోగ్యం క్షీణిస్తుందని తెలిసి కూడా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు.. రాష్ట్ర రాజకీయాల్లో ఇలాంటి శాడిజం రాజకీయాలు ఎప్పుడూ చూడలేదని కోటంరెడ్డి విమర్శించారు.చంద్రబాబుది అక్రమ అరెస్ట్ అని తెలిసినా.అధినేత ఆదేశాలతో టిడిపి కార్యకర్తలు ఎంతో ఓపిగ్గా ఉన్నారని. ఓపిక క్షీణిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు. చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యులను సీఎం జగన్ మానసిక క్షోబకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.. ప్రభుత్వం పతనం అవడం ఖాయమని.త్వరలోనే తెలుగుదేశం పార్టీ ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.చంద్రబాబు అరెస్టు వ్యవహారం దేశ వ్యాప్తంగా చర్చకి దారితీసిందని కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా జోక్యం చేసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.చంద్రబాబు నాయుడు ప్రాణానికి హాని ఉందని ప్రజల్లో భయాందోళన నెలకొని ఉందని కోటంరెడ్డి అన్నారు. చంద్రబాబు కడిగిన ముత్యంలో బయటకు వచ్చేంతవరకు తమ నిరసనలు ఆగవని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు మామిడాల మదు, మాజీ జెడ్పిటిసి ముప్పాల విజేత ,మాజీ మున్సిపల్ చైర్మన్ అనురాధ, మాజీ కార్పొరేటర్లు బాలాజీ,తెలుగు యువత అధ్యక్షుడు తిరుమల నాయుడు,రేవతి, భారీ స్థాయిలో మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏపీలో నిజాయితీకి పట్టిన దుస్థితిని ప్రపంచానికి చూపించండి

**ఓజిలి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** తెదేపా అధినేత చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ 'న్యాయానికి ఇంకెన్నాళ్లు సంకెళ్లు అంటూ వ్యవస్థలను నిలదీద్దామని ఓజిలి మండలం తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షులుదువ్వూరు శ్రీనివాసులు రెడ్డి ఆదివారం పిలుపునిచ్చారు. మాజీ ఎంపీ నెలవలసుబ్రహ్మణ్యం సుబ్రహ్మణ్యం ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ నాయుడు నాయకులు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న న్యాయానికి సంకెళ్లు కార్యక్రమంలో భాగంగా ఆదివారం మానమాలలోని ఆయన నివాసంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు తో కలిసి మీ చేతులకు తాళ్లతోనో, రిబ్బన్లతోనో, సంకెళ్లు వేసుకొని నిరసన కార్యక్రమం చేపట్టారు. ఏపీలో నిజాయితీకి పట్టిన దుస్థితిని ప్రపంచానికి చూపించండి" అంటూ ఉపాధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి పిలుపునిచ్చారు. అనంతం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు మూడుసార్లు ముఖ్యమంత్రిగా సేవలందించిన నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు ముమ్మాటికీ రాజకీయ కుట్రేనని అన్నారు. న్యాయస్థానాలపై తనకు అపారమైన నమ్మకం, గౌరవం ఉందన్నారు. కానీ నారా చంద్రబాబు నాయుడుకు వేసిన సంకెళ్లు మాత్రం ముమ్మాటికీ న్యాయానికి సంకెళ్లు గా మారిందన్నారు. ప్రతిపక్షాల పై ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును చూస్తే అన్యాయం చట్టంగా మారిందని,చేటు కాలానికి చెడు బుద్ధి అన్నట్లుగా అన్యాయం చట్టం అయితే ప్రజలకు తిరుగుబాటు కర్తవ్యంగా మారుతుందని ప్రభుత్వంపై మండిపడ్డారు.రాష్ట్రంలో ఉన్న అన్ని పార్టీలు తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం మద్దతునిస్తున్నట్లు ఆయన తెలిపారు. చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలో బయటకు వస్తారని, ఆయన ఆరోగ్యంగా ఉండాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను అని తెలిపారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని జగన్మోహన్ రెడ్డి జైలుకు వెళ్లడం తథ్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ,కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు

